మానవత నవోదయ ఫౌండేషన్

**MANAVATHA NAVODAYA FOUNDATION**

"తమసోమా జ్యోతిర్గమయ"

Transforming with a human touch

# మానస పరివారము

## "ఒక్కడి కోసం అందరూ - అందరి కోసం ఒక్కరు"

"దైవం మానుషరూపేణ" - సమాజంలో ఎవరైతే పొరుగువారిని ప్రేమిస్తారో వారిని నేను ప్రేమిస్తాను అన్నాడు దైవం - దైవం తాను సృష్టించిన మనుష్యులందరి మంచిచెడులు తానే చూడవలసి ఉంది గనుక తన స్థానంలో ఎవరైతే పొరుగువారిని ప్రేమిస్తూ వారికి సాయపడుచున్నారో వారందరినీ తనతో సమానమన్నాడు

అన్ని జన్మలలోనూ మానవజన్మ ఉత్కృష్టమైనది. సృష్టిలోని ఉన్న అన్ని జీవరాశులలోను ఎక్కువ ఆలోచనాశక్తి కలిగిన జీవిగా మనిషి మాత్రమే సృష్టించబడ్డాడు. అందుచేతే కాలానుగుణంగా మనిషి సమాజాన్ని సృష్టించుకోగలిగాడు. సమాజం అంటే **ఒక్కరికోసం అందరు - అందరికోసం ఒక్కరుగా** పరస్పరం ప్రేమాభిమానముతో సహకరించుకునే సద్భావనావాహిని. అటువంటి సమాజములో అందరు సుఖంగా ఉంటూ ఉన్నతంగా జీవించటం కోసం ఎన్నో వేల సంవత్సరాల అనుభవంతో విలువలను కాపాడగలిగిన కొన్ని నియమాలను రూపొందించుకున్నాడు.

మనుషులంతా మానవత్వ పరిధిలో నైతిక విలువల్ని పాటిస్తూ, తల్లి - తండ్రి, గురువు - దైవం, అతిదులను - ప్రేమ, భక్తి, గౌరవాలతో ఆదరిస్తూ జీవనాన్ని సాగిస్తే తద్వారా వ్యక్తి, వ్యక్తిద్వారా కుటుంబం, కుటుంబం ద్వారా సమాజం. సమాజం ద్వారా దేశం పురుగతి చెందుతుంది. సాటిమనిషిని ప్రేమిస్తూ, ధర్మాన్ని కాపాడుతూ, సత్యాన్ని నమ్ముతూ కృషిచేస్తే సమాజం భూతలస్వర్గంగా భాసిల్లుతుంది.

ఈ విషయాలు వయసుతో పాటు ఆలస్యంగా అందరికీ అనుభవంలోకి వస్తాయి కాని అనుభవంతో చెప్పిన పెద్దల మాట పాటిస్తే ఆదినుంచీ ఏ ఒడిదుడుకులు లేకుండా మనజీవనం సుఖమయంగాను - శుభప్రదంగానూ ఉంటుంది.

**"ధర్మోరక్షతి రక్షితః" - "కృషితో నాస్తి దుర్భిక్షం" - "సత్యమేవజయతే"**

